mantri square

EENADU



సిగరెట్ ముక్కలతో ఈఫిల్‌టవర్



టవర్ ముందు ఫొటోలు దిగుతున్న యువతులు

# సిగరెట్లతో ఈఫిల్‌టవర్!

## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సందేశం

బెంగళూరు, మే 28 (న్యూస్‌టుడే): సిగరెట్లతో రూపొందించిన 15అడుగుల ఎత్తు కలిగిన ఈఫిల్ టవర్, 20 అడుగుల ధూమపానానికి దూరంగా ఉండాలనే నినాదంతో కూడిన రూపాయి బిళ్లతో కూడిన చిత్రాన్ని గురువారం ఇక్కడ మంత్రి మాల్‌లో ఏర్పాటు చేశారు. మాల్ నిర్వాహకులు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పొగాకు ఉత్పత్తులు వినియోగించి వేలాది మంది క్యాన్సర్ తదితర వ్యాధుల బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. వారం పాటు వాటిని మాల్స్‌లో ఉంచుతారు. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు వాటిని ఏర్పాటు చేశారు.